ప్రజల చెంతకే వైద్యం

- 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలకు విశేష స్పందన
- వైద్య పరీక్షలకు తరలివచ్చిన రోగులు
- వైద్య సేవలపై హర్షం


బుచ్చిరాజుపాలెం ఆరోగ్య కేంద్రంలో మందులు పరిశీలిస్తున్న డాక్టర్ రేవతి


బుచ్చిరాజుపాలెం శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

విశాఖ విద్య: ప్రజల చెంతకే వైద్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. రెండో విడతలో భాగంగా 90వ వార్డు బుచ్చిరాజుపాలెం డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(యూపీహెచ్‌సీ) వద్ద గురువారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుచ్చిరాజుపాలెం సచివాలయం-2 పరిధిలోని సుసర్ల కాలనీ, సీతారామరాజు నగర్, శ్రీనివాస్ నగర్, లక్ష్మీనగర్ కు చెందిన ప్రజలకు వివిధ రకాల వైద్య సేవలు అందించారు. సచివాలయ ఆరోగ్య కార్యదర్శి, ఆశ కార్యకర్తలు కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేయటండంతో వైద్య సేవలు పొందేందుకు ప్రజలు తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన శిబిరంలో 350 మందికి వైద్య సేవలు అందించినట్లు యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రొంగలి రేవతి తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక కౌంటర్ వద్ద శిబిరానికి వచ్చే రోగులకు సంబంధించిన సమగ్ర వివరాలను వైద్య సిబ్బంది నమోదు చేశారు. వారి వివరాలను ఆన్‌లైన్ చేశారు. సాధారణ వైద్య సేవలతోపాటు చెవి, ముక్కు, గొంతు, మహిళల వ్యాధి నిపుణులు, కంటికి సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. చెంతకే స్పెషలిస్ట్ వైద్యులు వచ్చి సేవలు అందిస్తున్నారని తెలియడంతో వైద్యం చేయించుకునేందుకు వృద్ధులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వైద్య శిబిరాన్ని జీవీఎంసీ జోన్-8 కమిషనర్ హైమావతి సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు చుక్కా ప్రసాద్‌రెడ్డి, నమ్మి శ్రీను తగిన ఏర్పాట్లు చేశారు. శిబిరంలో వలంటీర్లు సేవలందించారు.


మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది


ములగాడ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల వివరాలు తెలుసుకుంటున్న నాయకులు

120 మందికి వైద్య సేవలు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు ములగాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గైనిక్, ఆర్థో, డెంటల్, ఐ, జనరల్ వైద్య నిపుణులు రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రూప మాట్లాడుతూ ఇక్కడ నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు మంచి స్పందన వస్తోందన్నారు. 120 మంది స్థానికులు వైద్య సేవలు పొందారని తెలిపారు. మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మి, టి.వి.రమణి తదితరులు శిబిరాన్ని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.

రథ సారథులు మీరే..

- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్
- వలంటీర్లతో ఆత్మీయ సమావేశం


హాజరైన వలంటీర్లు


మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

విశాఖ విద్య: ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజానీకం దరిచేర్చడంలో రథసారథులు వార్డు వలంటీర్లేనని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. 52వ వార్డు వలంటీర్లతో శాంతి నగర్ సమాజిక భవనంలో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రికగా భావిస్తున్న వలంటీర్ల వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇతర దేశాలను సైతం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేసిందన్నారు. వలంటీర్లందరూ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చే బాధ్యతను విజయవంతంగా పూర్తిచేశారన్నారు. రాబోతున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రాజకీయాలు అతీతంగా అర్హతే కొలమానంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.కృష్ణ (ఆల్ఫా కృష్ణ) అన్నారు. కార్యక్రమంలో సి.వో.సుధారిణి, గొంతిన రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రాంతాల్లో భద్రత ముఖ్యం


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం

గోపాలపట్నం: పనిచేసే ప్రాంతాల్లో భద్రత ముఖ్యమని ఎన్ఎస్టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్ అన్నారు. ఎన్ఎస్‌టీఎల్ మానసి ఆడిటోరియంలో గురువారం జాతీయ భద్రతా వారోత్సవాల ముంగిపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రయోగశాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా ఎన్ఎస్టీఎల్‌లో పలు విభాగాల్లో భద్రతా పోస్టర్లు, కరపత్రాలతో అవగాహన పెంచామన్నారు. సేఫ్టీ వాక్, సేఫ్టీ పోస్టర్ కాంపిటీషన్, క్విజ్, మాక్‌డ్రిల్, ఫైర్ ఫైటింగ్ ప్రాక్టీస్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఐఎన్ఎల్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్) జనరల్ మేనేజర్ డాక్టర్ రామ్‌ప్రసాద్ దువ్వాడ మాట్లాడుతూ సేఫ్టీ ప్రోటోకాల్ ఎలా పాటించాలో వివరించారు. బిహేవియర్ సేఫ్టీ, లీడర్‌షిప్ అనే అంశంపై స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ (సేఫ్టీ) కేటీపీ రుద్రప్ప అవగాహన కల్పించారు. సీఐడీ డిప్యూటీ సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ డి.లక్ష్మణరావు మాట్లాడుతూ సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి. వాటి నుంచి ఏవిధంగా జాగ్రత్త పడాలి అనే అంశాలను వివరించారు. అనంతరం వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఎన్ఎస్టీఎల్ సేఫ్టీ హెడ్ సైంటిస్ట్ ఎఫ్ ఎస్వీ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్టీఎల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, వర్క్స్ కమిటీ సభ్యులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మహిళా సమాఖ్య సమావేశం


సమావేశమైన మహిళా సమాఖ్య సభ్యులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు లక్ష్మీనగర్-ఎఫ్ బ్లాక్‌లో గురువారం మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తోన్న స్త్రీ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్చించుకున్నారు. వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు నమ్మి శ్రీను సమావేశంలో పాల్గొని మహిళల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు అంతా ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. మహిళలు ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకొస్తే, వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజక వర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో వార్డు వలంటీరు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత


చెక్ అందజేస్తున్న పుర్రె సురేష్‌యాదవ్

మల్కాపురం : జీవీఎంసీ 59వ వార్డు హనుమాన్‌నగర్ కొండ ప్రాంతానికి చెందిన లాలం సోమేశ్వరరావు ఇటీవల క్యాన్సర్‌తో మృతి చెందారు. మృతుడు వైఎస్సార్ బీమా ఉండటంతో ఆ కుటుంబానికి తొలి విడతగా రూ.10వేలు సాయంతో పాటు బాండ్, మిగిలిన నగదుకు సంబంధించి చెక్‌ను ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో వలంటీర్ శ్రీదేవి, సచివాలయ సిబ్బంది, వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు వైద్య పరీక్షలు


స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న విజయ్‌శేఖర్

సింధియా: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేవల్ డాక్‌యార్డ్‌లోని వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో మహిళా ఉద్యోగుల కోసం ఎముకల వ్యాధి, రక్తహీనతపై అవగాహన, స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి నేవల్ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటిండెంట్ రియర్ అడ్మిరల్ ఆర్.విజయ్‌శేఖర్ పాల్గొన్నారు. మొత్తం 198 మంది మహిళా ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

సీతంపేట: వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారిణి దూసి అనూరాధను ముఖ్య అతిథి జీఎస్టీ అండ్ కస్టమ్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జీన్ జేసుదాస్ సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు విద్యలో రాణించాలన్నారు. అనంతరం దాసి చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రజలందరికీ పరిశుభ్రమైన తాగునీరు


తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

విశాఖ విద్య: ప్రజలందరికీ తాగునీరు అందించేందుకు శ్రద్ధ తీసుకుంటున్నామని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తెలిపారు. 52వ వార్డు మర్రిపాలెం వుడా లేఅవుట్ రజక కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా పథకాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల దాహార్తి సమస్యను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రజక కాలనీ వాసులకు 24 గంటల పాటు తాగునీరు సరఫరా అవుతుందన్నారు. నీటి సమస్య పరిష్కారానికి సహకరించిన వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌కు కాలనీ వాసుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని శ్రీధర్ కోరారు.

పోలీస్ స్టేషన్లకు టెన్త్ పరీక్షా పేపర్లు

గోపాలపట్నం: ఈ నెల 18 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వాటి పరీక్షా పేపర్లు ఎయిర్‌పోర్టు, గోపాలపట్నం పోలీస్ స్టేషన్లకు చేరుకున్నాయి. బుధవారం కొన్ని పేపర్లు రాగా.. గురువారం మరికొన్ని వచ్చాయి. వీటిని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రోజువారి పరీక్షలు, సెంటర్ల వారీగా విడదీసి ట్రంకు పెట్టెల్లో భద్రపరిచారు. వీటికి సీల్ వేసి స్టేషన్‌కు అప్పగించారు. ఈ ప్రక్రియలో విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలో 3 సెంటర్లకు, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 10 సెంటర్లకు ప్రశ పత్రాలు వచ్చాయి.

మహిళలు ఉన్నతంగా ఎదగాలి


మహిళా దినోత్సవంలో పాల్గొన్న ధాన్ ఫౌండేషన్, కళంజియా ప్రతినిధులు

మల్కాపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ధాన్ ఫౌండేషన్, కళంజియా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం కోరమాండల్ సమీపాన నెహ్రూనగర్‌లోని సామాజిక భవనంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అతిథులుగా లయ ఆర్గనైజేషన్ ప్రతినిధి, సామాజిక వేత్త జయశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని, అందుకు అవసరమైన చదువు, వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొంది పలువురికి ఉపాధి కల్పించే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. జీవనోపాధి శిక్షణకు సంబంధించి తమ సంస్థ ఎల్లప్పుడూ మహిళలకు అండగా నిలుస్తుందన్నారు. కేక్ కట్‌చేసి మహిళ ప్రతినిధులు తినిపించుకున్నారు. కార్యక్రమంలో సమాఖ్య కో-ఆర్డినేటర్ సుభాషిణి, క్యూర్ ప్రాజెక్ట్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో సాయిబాబా


మంత్రపుష్ప పూజలో పాల్గొన్న భక్తులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్ ఈబీ కాలనీలోని షిర్డీసాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం బాబాకు పంచామృతాలతో అర్చకులు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ చేసిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తుల గోత్రనామాలతో అర్చకులు పూజలు, అష్టోత్తర శతనామార్చన చేశారు. సాయంత్రం బాబాకు పంచహారతులు ఇచ్చారు. భక్తులంతా సామూహికంగా సాయి సంకీర్తన ఆలపించి, మంత్రపుష్పం జపించారు. ప్రత్యేక హారతులు ఇచ్చిన తరువాత బాబావారికి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు విళ్లా సత్యనారాయణరావు, కోశాధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన


ఇందిరానగర్ పాఠశాలలో పరిస్థితులపై ఆరా తీస్తున్న ఎన్‌సీఈఆర్‌టీ బృందం

గోపాలపట్నం: గోపాలపట్నం ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాన్ని జాతీయ పరిశోధన శిక్షణ సంస్థ ప్రతినిధులు గురువారం పరిశీలించారు. కేంద్రంలోని సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రొఫెసర్ ఎస్‌సీ చౌహాన్ ఆధ్వర్యంలో సభ్యులు డాక్టర్ నాగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ వినోద్ శర్మ, రవి ప్రతాప్ సింగ్, డైట్ లెక్చరర్ జె.మాధవి, సహాయ అకాడమిక్ మోనటరింగ్ అధికారి లక్ష్మి సందర్శించారు. సెంటర్‌లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలివంచారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దివాకర్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సింహాచలం, సీఆర్‌పీ కరుణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రగతిలో మహిళల పాత్ర ప్రశంసనీయం


మాట్లాడుతున్న డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్


ఉత్తమ పనితీరు కనబర్చిన మహిళా ఉద్యోగులతో ఈకార్వో ప్రతినిధులు

తాటిచెట్లపాలెం: ఈస్ట్ కోస్ట్ రైల్వే వుమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్(ఈకార్వో) వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో వారం రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారంతో ఘనంగా ముగిశాయి. రైల్‌క్లబ్‌లో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథి డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ వాల్తేర్ డివిజన్ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో ప్రశంసనీయమంటూ వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు రైల్వేకు మాత్రమే కాదని, దేశానికి ఆణిముత్యాలని కొనియాడారు. వాల్తేర్ డివిజన్‌లో లోకో పైలట్స్‌గా, ట్రాక్ మెయింటనర్స్‌గా, ట్రైన్ మేనేజర్స్‌గా, సిగ్నల్, టెలికం, ఆరోగ్య కేంద్రాల్లో, రైల్వే భద్రతా దళంలో విధులు నిర్వర్తిస్తున్న నారీశక్తిని అభినందించారు. ఈకార్వో ప్రెసిడెంట్ మంజుశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పురుషులతో పోటీపడి అన్ని రంగాలు, విభాగాల్లో నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. రైల్వేలో తమ తమ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన 43 మంది మహిళా ఉద్యోగులను ఈకార్వో ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో ఓమెగా హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ నిత్య, డాక్టర్ పి.వేంకటేశ్వరరావు మహిళల్లో వచ్చే బలహీనతలు, సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఏడీఆర్‌ఎంలు సుధీర్‌కుమార్ గుప్తా(ఇన్‌ఫ్రా), మనోజ్‌కుమార్ సాహూ(ఆపరేషన్స్), ఈకార్వో వైస్ ప్రెసిడెంట్ మధుస్మిత సాహూ, సెక్రటరీ అంకిత శర్మ, కార్యవర్గ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్

రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఐవోసీఎల్


విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి భోజనం చేస్తున్న అధికారులు

మల్కాపురం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి. నాడు-నేడు ద్వారా ప్రభుత్వం.. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి అద్భుతంగా తీర్చిదిద్దింది. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు సైతం పాఠశాలల అభివృద్ధికి అండగా నిలిచాయి. ఇందులో భాగంగానే ఐవోసీఎల్ సంస్థ మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాలును నిర్మించింది. సీఎస్సార్‌లో భాగంగా రూ.50 లక్షలు వెచ్చించి డైనింగ్ హాలు, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ఈ డైనింగ్ హాలును జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐవోసీఎల్ సంస్థ విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం డైనింగ్ హాలు, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మరిన్ని సంస్థలు ముందుకొచ్చి.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి ఆయన భోజనం చేశారు. ఐవోసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనీల్, జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, ఐవోసీఎల్ డీజీఎం(హెచ్‌ఆర్) కైలాష్‌కాంత్, హెచ్‌ఎం రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

21 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందుతులకు రిమాండ్

గోపాలపట్నం: ఎన్ఏడీ జంక్షన్‌లో బుధవారం రాత్రి రెండు బ్యాగుల గంజాయితో ఇద్దరు వ్యక్తులను ఎయిర్‌పోర్టు పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా.. ఇద్దరు వ్యక్తులు పూటుగా మద్యం తాగి రెండు బ్యాగులతో బస్సు ఎక్కేందుకు యత్నించారు. వీరి వద్ద నుంచి మద్యం, గంజాయి వాసన రావడంతో ప్రయాణికులు గుర్తించి నిలదీశారు. సరైన సమాధానం రాకపోవడంతో వారిని బస్సు నుంచి కిందికి దించి పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి ఎస్ఐ వరలక్ష్మి, సిబ్బంది చేరుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద ఉన్న బ్యాగులు పరిశీలించగా 21 కిలోల గంజాయిని గుర్తించారు. గంజాయి బ్యాగులతోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు చెందిన శ్రీదర్, కుమార్ భార్గయ్ జైపూర్‌లో గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ తరలించేందుకు యత్నిస్తుండగా.. ఎన్ఏడీలో పట్టుకుని గంజాయి, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

అదుపు తప్పిన కారు


డివైడర్ పైకి దూసుకుపోయిన కారు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంత ప్రధాన సేవా మార్గంలో అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకుపోయింది. ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. నేవల్ ఉద్యోగికి చెందిన కారు మల్కాపురం నుంచి ఐఎన్ఎస్ కల్యాణి ఆస్పత్రి మీదుగా హెచ్‌పీసీఎల్ కల్యాణి గేటు వైపు వస్తోంది. అక్కడ మలుపు తిప్పే సమయంలో అదుపు తప్పి డివైడర్ పైకి దూసుకుపోయింది. కారు నడుపుతున్న వ్యక్తి అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికుల సాయంతో డివైడర్ పైనుంచి కారును తొలగించారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed through this notice that our client **Kodukula Laxmi**, W/o. Late Junnuri Janaki Ramaiah, R/o. D.No.3-B7/6, Saradanagar, Narsipatnam, Visakhapatnam. While, on 23-06-2019 she Lost her husband's Original Document at Narsipatnam RTC Complex Vide Registered **Sale deed Doc. No. 3389/2006**, registered before sub registrar's office, Gopalapatnam was missing and lost. My client has lodged a complaint before the nearest Narsipatnam police station within the limits of Visakhapatnam Rural. If any one of the general public find the above referred document kindly tender the same to the below address.

B. SREEBALA & P. D. V. JEDIDIAH
Advocates
Kings Enclave (FF-2), D.No: 44-5-47/4, Thatichetlapalem, Visakhapatnam.
Cell: 99598 69892, 89788 14244